www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 17 జనవరి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## సర్పంచ్ ఏసుబాబుకు సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

విశిష్ట సేవా పురస్కార గ్రహీత తాండవపల్లి సర్పంచ్ గంగుమల్ల ఏసుబాబును మంగళవారం ఆయన స్వగృహంలో డొక్కా సీతమ్మ నేషనల్ అవార్డ్ గ్రహీత కరాటం ప్రవీణ్, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆయనకు మానవతా స్వచ్ఛంద సేవా సమితి వారు హైకోర్టు న్యాయమూర్తి ఎన్.బాలయోగి ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో నంద్యాల సత్యనారాయణ, పెద్ద,యర్రంసెట్టి నాయుడు, ఆకుల అర్జునరావు, గొల్లపల్లి వేంకటేశ్వరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


యేసుబాబును సన్మానిస్తున్న ప్రవీణ్ తదితరులు

# ఈసారీ గెలుపు కోడిదే...

- కత్తులు దూసిన కోళ్లు..
- చేతులు మారిన రూ.కోట్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా జూదాలు
- పోలీసుల ప్రేక్షక పాత్ర

**హైకోర్టు ఆదేశించినా... పోలీసులు హెచ్చరికలు జారీ చేసినా... షరామాములుగా ఈ ఏడాదీ ఖాకీపై కోడి పైచేయి సాధించింది. పండగ మూడు రోజులూ కోళ్ల కత్తులు దూయగా... రాజకీయ ఒత్తిళ్ల మధ్య ఖాకీలు ప్రేక్షక పాత్ర పోషించారు. ఫలితంగా రూ.కోట్లు చేతులు మారాయి. సామాన్యులు జేబులు గుల్లయ్యాయి.**

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పండుగ వారం రోజుల ముందు నుంచే పోలీసులు అవగాహనా సమావేశాలు నిర్వహించారు. కోడిపందేలు జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. పలువురిని బైండోవర్ చేశారు. ఆఖరి అస్త్రంగా మైక్ ద్వారా సైతం ప్రచారం చేయించారు. ఇవేమీ కోడి పందేలను ఆపలేకపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 500 బరుల్లో మూడు రోజుల పాటు కోడి పందేలతో పాటూ గుండాటలు, పేకాటలు జోరుగా సాగాయి. మొత్తంగా ఈ ఏడాది పండగ సీజన్లో దాదాపు రూ.500 కోట్లుపైనే సొమ్ములు చేతులు మారినట్లు అంచనా.

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ తిమ్మాపురంలో భారీ స్థాయిలో పందేలు జరిగాయి. పండుగ మూడు రోజులు ఇక్కడ హైటెక్ హంగులు కనిపించించాయి. స్థానిక ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ప్రోద్భలంతో ఆయన అనుచరులు భారీ ఏర్పాట్లు చేశారు. వాహనాల పార్కింగ్ కు పెద్ద ఖాళీ స్థలం కూడా ఏర్పాటు చేశారంటే ఎంత స్థాయిలో పందేలు, జూదాలు జరిగాయో అర్థం అవుతుంది. వీఐపీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. రోజుకు 40 పందేల చొప్పున నిర్వహిస్తున్నారు. ఒక్కో పందేం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు తక్కువ కాకుండా ఉందని సమాచారం. అలాగే వాకలపూడి, వలసపాకల, సర్పవరం, కొవ్వూరు, తూరంగి గ్రామాల్లోనూ పందెం శిబిరాలను నిర్వహించారు. కరప, పిఠాపురం, గొల్లప్రోలు, తాళ్లరేవు, తుని, కోట నందూరు, జగ్గంపేట, గండేపల్లి ఇలా అన్ని మండలాల్లో పందేలు జోరుగా జరిగాయి. ఎన్నికల సంవత్సరం కావడంతో అధికార పార్టీ నేతలు ఈ సారి సంక్రాంతి సంబరాల పేరుతో జూదాలు గట్టిగానే నిర్వహించారు. అనుచరులు, కార్యకర్తలను దష్టిలో పెట్టుకుని బరులు వద్ద వేలం పాటలు నిర్వహించి సొమ్ములు చేసుకున్నారు. అటు కోనసీమ వ్యాప్తంగా పందేలు విచ్చలవిడిగా జరిపారు. రాజోలు, అల్లవరం అమలాపురం, మల్కిపురం, మామిడికుదురు, కాట్రేనికోన, రావులపాలెం, ఆత్రేయపురం తదితర మండలాల్లో జరిగిన పందేల్లో మగ వారితో బాటు మహిళలు కూడా ఉత్సహంగా పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం, ధవలేశ్వరం, కొవ్వూరు, కడియం, తాళ్లపూడి, నిడదవోలు, గోపాలపురం, దేవరపల్లి, పెరవలి తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరిగాయి. విఐపి గ్యాలరీలు సైతం ఏర్పాటు చేశారు. ఇక్కడ పందేలు చూడడానికి ఇతర జిల్లాల నుంచి జనం భారీగా తరలి వచ్చారు. మరోవైపు నిబంధనలను పక్కన పెట్టి ఎక్కడికక్కడ మద్యం విక్రయాలు కూడా ఎక్కువ చోట్ల జరిగాయి. ఏర్పాటు చేసిన బరులు ద్వారా రూ.కోట్లు సొమ్ములు చేతులు మారినట్లు సమాచారం. పండగ మూడు రోజుల్లో వేలాదిమంది ఈ పందేలు,జూదాల్లో ఉత్సహంగా పాల్గొన్నారు.లక్షలాది రూపాయలకు వేలంపాట పాడుకొని మరీ పందెం రాయుళ్లు బరితెగించారు. గుండాట నిర్వహణ ద్వారా ఎక్కువ మొత్తంలో సొమ్ములు చేతులు మారాయని ఒక అంచనా.

**కొట్లాటలు, పోలీసులు దాడులు**

కొన్ని చోట్ల బరులు వద్ద కోట్లాటలు జరిగాయి. పిఠాపురం మండలం ఎఫ్.కె.పాలెంలో రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ వివాదంలో నలుగురు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. చివరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని చెదరగొట్టారు. యు.కొత్తపల్లి మండలం వాకతిప్పలో ఇద్దరి మధ్య జరిగిన కోట్లాటలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పలుచోట్ల పోలీసులు దాడులు చేపసి బరులను ధ్వంసం చేశారు. కాకినాడ సబ్ డివిజన్ తిమ్మాపురం మండల గ్రామాలైన నేమాం, పండూరు, పరకాలువలలో, కరప మండలం విజయారాయుడుపాలెం, పిఠాపురం మండలం ఎఫ్.కే.పాలెం, గొల్లప్రోలు మండలం వన్నేపూడి, చెందుర్తి గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను ధ్వంసం చేసారు. పెద్దాపురం సబ్ డివిజన్ లోని గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట , ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామాలలో బరుల శిబిరాలను ప్రత్యేక పోలీసు బందాలు నిర్వీర్యం చేశారు.

రాజమహేంద్రవరం రూరల్ కవలగొయ్యిలో ఏర్పాటు చేసిన బరి

**లెక్కచేయని హెచ్చరికలు**

పోలీసులు, జిల్లా కలెక్టర్ హెచ్చరికలను లెక్కచేయకుండా పందెం రాయుళ్ల తమ పని కానించారు. ఒక్కో బరి వద్ద వందల సంఖ్యలో గుమిగూడి పందేలు,జూదాల్లో పాల్గొన్నారు.కొన్ని చోట్ల జూదాలను కట్టడి చేసేందుకు పోలీసులు ప్రయత్నాలు జరిపినా రాజకీయ నేతల ఒత్తిళ్ళతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సామాన్యుల జేబులు గుల్ల**

సంక్రాంతి పండగ నేపథ్యంలో సామాన్య ప్రజానీకం తమ జేబులను గుల్ల చేసుకున్నారు.ఆయా శిబిరాల వద్ద గుండాట, పేకాటల వద్ద పోటీపడి మరీ జూదాల్లో పాల్గొన్నారు.వారి బలహీనతలను ఆసరాగా చేసుకుని జూదాల నిర్వాహకులు రేయింబవళ్లు ఆటలు కొనసాగించారు.కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పలువురు ఈ పండగ పుణ్యాన జేబులు ఖాళీ చేసుకున్నారు.

### కోనసీమలోని పలు మండలాల్లో ..

**కాట్రేనికోన**: కాట్రేనికోన మండలంలో చెయ్యేరు, గెద్దనపల్లి, వేట్లపాలెం మొక్కల తిప్ప గ్రామాల్లో పందేలు యథేచ్ఛగా సాగాయి. రూ.లక్షలు చేతులు మారాయి. **రాజోలు** : జిల్లాలో సుమారు రూ.50 నుంచి రూ.70 కోట్ల పందేలు జరిగి ఉంటాయని సమాచారం. పేకాట, గుండాటలు కూడా జోరుగా సాగాయి. అనేక చోట్ల ప్రజాప్రతినిధులే ముందుండి కోడిపందేలను నిర్వహించారు. కోనసీమలో కోడి పందేలు పెద్ద ఎత్తున సాగాయి. ప్రధానంగా 16 మండలాలలో 100 కి పైగా ప్రాంతాల్లో కోడి పందేలు జోరుగా సాగాయి. రాజోలు మండలం 216 జాతీయ రహదారి చెంతనే శివకోడు వద్ద కోడి పందేలు, గుండాట శిబిరాలు నిర్వహించడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. పలు గ్రామాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా ప్రధాన రహదారుల చెంతనే జోరుగా సాగాయి. మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో భారీ స్థాయిలో పందేలు నిర్వహించారు. పి.గన్నవరం నియోజకవర్గంలో అక్కడక్కడా పందేలు జరిగాయి. ఆత్రేయపురం మండలంలో లొల్ల, పేరవరం, ర్యాలీ, వసంతవాడ తదితర గ్రామాల్లో పెద్దబరుల్లో పందేలు నిర్వహించారు.. రామచంద్రపురం, కొత్తపేట, మండపేట నియోజవకవర్గంలో పందేలు నిరాటంకంగా సాగాయి. **ఉప్పలగుప్తం** : సంక్రాంతి సందర్భంగా మూడు రోజులపాటు ఎన్. కొత్తపల్లి,ఎస్.యానాం, చల్లపల్లి, గొల్లవిల్లి, పెదగాడవిల్లి గ్రామాల్లో కోడిపందేలు, గుండాటలు నిర్వహించారు. **రామచంద్రపురం**: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ కోడిపందేలు యథేచ్ఛగా కొనసాగాయి.

కాట్రేనికోన మండలం గెద్దనపల్లిలో కోడిపందేలు

రాజోలు మండలం చింతలపల్లిలో గుండాట

మామిడికుదురు మండలం గెద్దాడలో ఢీ కొంటున్న కోళ్లు

# వినతిపత్రాలు సమర్పిస్తూ.. పిండి వంటలు పెడుతూ..

## 36వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం గత 36 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్‌వాడీల కొనసాగుతోంది. మంగళవారం జిల్లాలో అంగన్‌వాడీలు పలు విధాలుగా నిరసన తెలిపారు. ఎంఎల్‌సి ఐవి, ప్రజా సంఘాల నాయకులు అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు.

**అమలాపురం** భోగి, సంక్రాంతి, కనుమ పండగలో కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలోనే గడిపి తమ నిరసన ప్రభుత్వానికి తెలియజేశారు. మంగళవారం అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు సందర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు తన మద్దతు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. అమలాపురం ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె శిబిరంలో విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **రామచంద్రపురం** తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకుండా పండగ రోజు కూడా రోడ్లమీద అంగనవాడీలను ఉంచిన వైఎస్.జగన్ అసమర్ధ ముఖ్యమంత్రిగా చరిత్రలోనిలిచిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 36రోజుల నుంచి సమ్మె చేస్తున్న మొండిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా 2 వ రోజు రామచంద్రపురంలో అంగన్‌వాడీలు సంతకాల సేకరణ జరిగిందని వివరించారు. సమ్మెలో అంగనవాడి నాయకులు వాసంశెట్టి సూర్యకుమారి, విజయలక్ష్మి, శ్రీదేవి, జహరా, దుర్గ, వెంకటరత్నం, గోంతి దేవి, వీర వేణి, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్లు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురు లో అంగన్ వాడీల చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఎస్మా జిఒ ఉప సం హరించుకోవాలని, డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని కోరుతూ 'ప్రభ'కు వినతిపత్రం అందించారు. **ముమ్మిడివరం** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న దిగిరాని ప్రభుత్వ తీరును నిరసిస్తూ పండగ పూట శిబిరంలోనే పిండి వంటలు వండి ముఖ్యమంత్రి జగన్, మంత్రి బొత్స మరియు సలహాదారు సజ్జల చిత్రపటాలకు పెట్టి అంగన్ వాడీలు నిరసన తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష, కార్యదర్శులు జయలక్ష్మి, దుర్గా మల్లేశ్వరి ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్ వాడీలు కారంతో బోజనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 36 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం దిగి రాకపోవడంతో పిండి వంటలు చేసి ముఖ్యమంత్రి జగన్, మంత్రి బొత్స మరియు సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఫొటోల ముందు పిండి వంటలు పెట్టి మీకు తీపి బోజనాలు మాకు కారం బోజనాలే గతి అంటూ వినూత్న రీతిలో నిరసన నినాదాలు చేశారు. కనీస వేతనం రూ.26 వేలు,సమాన పనికి సమన వేతనం, గ్రాట్యుటీ అమలు తో పాటు ఉద్యోగ భద్రత వంటి హామీలు సాధించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.ఈ నిరసనలో సెక్టార్ లీడర్ ధనలక్ష్మి జి.శ్రీదేవి, జి.మంగాయమ్మ, వి.తలుపులమ్మ, ఎన్.విజయ కుమారి, కె సత్యవతి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**మండపేట** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా శిబిరం వద్ద కనుమ పండుగను జరుపుకున్నారు. కనుమ రోజున ఆకలి కడుపుతో అంగన్‌వాడీలకు కన్నీళ్లు అంటూ నినాదాలు చేశారు. హరిదాసు వేషం వేసిన అంగన్‌వాడకి బియ్యం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ నాయకులు ఆహార దీక్షలు చేస్తారన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. సమస్యలు పరిష్కారమయేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం అంగన్‌వాడీలు మాట్లాడుతూప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచేది లేదన్నారు కార్యక్రమంలో మండపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.వెంటనే వేతనాలు పెంచుకున్నట్లు మరో జీవో ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.

అమలాపురంలో అంగన్‌వాడీల దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రభకు వినతిపత్రం అందిసున్న మామిడికుదురు అంగన్ వాడీలు

మండపేటలో హరిదాసు వేషంలో ఉన్న అంగన్‌వాడీకి బియ్యం వేసి నిరసన

ముమ్మిడివరంలో సిఎం జగన్, మంత్రి బొత్స సత్యనారాయణ, ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చిత్రపటాల వద్ద పిండివంటలు పెట్టిన అంగన్‌వాడీలు

రామచంద్రపురంల సంతకాలు సేకరిస్తున్న అంగన్‌వాడీలు

## కార్టూ'నిజం'



కుటుంబసభ్యులకు నగదును అందజేస్తున్న సిఐటియు నాయకులు

## అంగన్‌వాడీ హెల్పర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

అంగన్‌వాడీ హెల్పర్ గా పనిచేస్తున్న టి.కొత్తపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న గంజావారి మెరక గ్రామానికి చెందిన గంజా సుగుణ ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులను సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు, అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు గోసంగి బేబిరాణి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మంగళవారం పరామర్శిచారు. మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.20వేల నగదు అందజేశారు. వీరి వెంట సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, ముమ్మిడివరం నియోజకవర్గ అంగన్‌వాడీ పాజెక్టు అధ్యక్షురాలు ఎస్.దుర్గామహేశ్వరి, అంగన్‌వాడీ వర్కర్స్ ఉన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో వేర్వేరుచోట్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.
**కాట్రేనికోన** కందికుప్ప హైస్కూల్లో1994-95 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులంతా కలిసి ఆటపాటలతో సందడిచేశారు. అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏడిద అనిల్ కుమార్ నాతీ నాగేశ్వరరావు, సంసాని ప్రసాద్, గుదే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మన కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఆపద వచ్చినా మనందరం కలిసి ఆదుకోవాలని అన్నారు. మన పిల్లలను బాగా చదివించాలనిచదువుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మన కుటుంబాల్లో ఆపదైనా, శుభకార్యమైనా షేర్ చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో నాతి రమేష్, మల్లాడి కాసులయ్య, చోడవరపు శ్రీనివాస్, కూరాకుల రామకష్ణ, నిమ్మితి ధనబాబు, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, విత్తనాలు రాంబాబు, మోకా రాంబాబు, క్రాఫ్ట్ మేడం కుమారుడు ప్రసాద్, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మగటపల్లి హైస్కూల్ నందు మంగళవారం 1997-98లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సంక్రాంతి సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 25ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేచి ఆట పాట లతో ఉల్లాసం గా గడిపారు. జ్ఞాపికగా ఆనాటి గ్రూప్ ఫొటో లామినేషన్ చేసి అందరికి అందించారు. ఈ కార్యక్రమంలో నామన సురేష్, నామన ప్రసాద్, వలవల శ్రీబాలాజీ బొలి సెట్టి నాగబాబు, కె. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కాట్రేనికోన మండలం కందికుప్ప హైస్కూల్ 94-95 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

కార్యక్రమంలో పాల్గొన్న మామిడికుదురు మండలం మగటపల్లి హైస్కూల్ 97-98 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

## సంప్రదాయాలను రక్షించుకోవాలి

ప్రజాశక్తి-ఆలమూరు

మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, ప్రాచీన సాంప్రదాయాలకు అమ్మవారి జాతర్లు నిదర్శనంగా ఉన్నాయని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, పారిశ్రామికవేత్త మురళీకష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు అన్నారు. ఆలమూరు గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలలో మంగళవారం పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురపరెడ్డి సత్య, సలాది జయప్రకాష్, ఉమ్మడి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్ల డేవిడ్, గారపాటి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రావులమ్మవారి జాతరలో పాల్గొన్న శ్రీనివాస్, పాపారావు

# ప్రభవించిన కోనసీమ

- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- ప్రత్యేక ఆకర్షణగా వాకలగరువు, తొండవరం ప్రభలు
- జగ్గన్నతోట తీర్థంలో కిటకిటలాడిన జనం

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్‌బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంగళవారం ప్రభలతీర్థం అంబరానంటింది. ప్రభలను తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చారు.

**అంబాజీపేట** సంక్రాంతి రోజున కోనసీమ ప్రభవించింది.జగ్గన్నతోట, వాకలగరువు, తొండవరం, పలుగ్రామాల నుంచి ప్రభలను ఉత్సాహంగా వరి చేలు,అప్పర కౌశిక్ దాటిస్తూ కేరింతలతో బాణాసంచా కాలుస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. హరిదాసు, గంగిరెద్ది వారు వీధి వీధి తిరుగుతూ సందడి చేశారు. సంప్రదాయాన్ని గౌరవిస్తూ వేలాది మంది ఈ ప్రభలను చూసేందుకు తరలివచ్చారు. ఊరు వాడా సంక్రాంతి వేడుకలు వెదజల్లారు. కోనసీమలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. **ఉప్పలగుప్తం** సంక్రాంతి పండగను మండలంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు మంగళవారం కనుమ పండగ సందర్భంగా గొల్లవిల్లి, భీమనపల్లి,చల్లపల్లి, ఎన్.కొత్తపల్లి,విలసవిల్లి ఎస్.యానాం తదితర గ్రామాల్లో ప్రభల ఊరేగింపులు, తీర్థాలను జరిపారు. **రామచంద్రపురం** కె.గంగవరం మండలంలోని శివల గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే ప్రభల తీర్థం మంగళవారం వైభవంగా జరిగింది. ఇక్కడ గల పేరంటాల పాపమ్మ అమ్మవారి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. పరిసర ప్రాంతం నుం,చి పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కుబడులు చెల్లించుకున్నారు. కుడుపూరు, దంగేరు, కుందూరు, శివల గ్రామాల నుంచి అలంకరించిన ప్రభలను భక్తులు సేవల పేరంటాల పాపమ్మ గుడి వద్దకు తరలించారు పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనం ప్రభలను సందర్శించారు. **కొత్తపేట** ఉభయగోదావరి జిల్లా ల్లో ప్రభల ఉత్సవాలకు భిన్నంగా మకర సంక్రాంతి రోజున కొత్తపేట లో ప్రభల ఉత్సవం కనులవిందుగా జరిగింది. సుమారు 500 ఏళ్ల నుంచి అనాధిగా వస్తున్న ఆనవాయితీ.ఈ ఉత్సవం మకర సంక్రాంతి ఉదయం మొదలై మరుసటి కనుమ రోజు ఉదయం వరకు నిరంతరాయంగా నిర్వహించారు. స్థానిక పాత రామాలయం, కొత్త రామాలయం,బొడిపాలెం వీధుల వారు ఈ ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ ప్రభలను ఆకర్షణీయంగా వీరభద్రస్వామి వారిని, వివిధ దేవతా మూర్తులను రంగురంగుల ధారాలతో, కొత్త వస్త్రాలతో అలంకరించి రూపుదిద్దారు. మొదటి బందంగా పాత రామాలయం,రెండో బందముగా కొత్త రామాలయం వీధుల ప్రభలు ఆయా వీధుల్లో ఉరేగించిన అనంతరం ప్రధాన రహదారిపై మేళతాళలతో,సంగీత వాయిద్యాలతో,యువకుల కేరింతలతో, ఆటపాటలతో కొత్తపేట హైస్కూల్, జూనియర్ కాలేజ్ ప్రాంగణానికి ఉరేగింపుగా తీసుకువెళ్లారు. అయితే పాత రామాలయం వీధికి చెందిన లక్ష్మీ గణపతి ప్రభను శ్రీరాముడు ఆకతితో అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణీయంగా చూపరులను ఆకట్టుకుంది.ఈ ప్రభలను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి తమ స్వగ్రామలకు ప్రజలు తరలివచ్చారు. దీంతో ఎక్కడికక్కడే రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.అనంతరం ప్రధాన రెండు వీధులతో పాటుగా బోడిపాలెం వీధి వారు అబ్బురపరిచే విధంగా బాణసంచా సామగ్రిలను పోటా పోటీగా కాల్పులు అబ్బురపరచాయి. ఉత్సవాల్లో పియుసి ఛైర్మన్ మరియు కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, టిడిని ఇంఛార్జ్ బండారు సత్యానందరావు, జనసేన ఇంఛార్జి బండారు శ్రీనివాసరావు అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభలను దర్శించుకున్నారు. అలాగే కనుమ రోజు మండల పరిధిలో వాడపాలెం,మందపల్లి,అవిడి గ్రామాల్లో జరిగిన ప్రభల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ పర్యవేక్షణలో రావులపాలెం సిఐ రజనీకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

అంబాజీపేట మండలంలో వరిచేలు, అప్పర కౌశిక్ దాటిస్తున్న జగ్గన్నతోట ప్రభలు

అంబాజీపేట మండలంలో వాకలగరువు, తొండవరం ఎత్తయిన ప్రభలు

### ప్రభను దర్శించుకున్న ఎంఎల్ఎ

**మామిడికుదురు** నగరం లో ప్రభను దర్శించుకుని ఎంఎల్ఎ కొండేటి చిట్టి బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ప్రభ ను మోసారు. ఊరేగింపుగా మామిడికుదురు శివారు కోర్లగుంట చేరుకుంది. పెదపట్నం లో 9ప్రభ లు ఊరే గింపుగా వచ్చి ప్రభను తీసుకు వె ళ్లేందుకు వంతెన సదుపాయం అందుబాటులో ఉన్న ప్రధాన పంట కాలువ లో దిగి ప్రభ లను తీసుకు వచే దశ్యలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. పాశర్లపూడి నుంచి 2ప్రభ లు రోడ్ మార్గం ద్వారా ట్రాలీ పై కోర్లగుంట చేరుకుంది. ఈదరాడ ప్రభను అయిదు కిలోమీటర్లు రోడ్డు మార్గం ద్వారా మోసుకని కోర్లగుంట

కొత్తపేట మండలంలో అవిడి నుంచి డామ్ సెంటర్‌కు తరలివెళుతున్న ప్రభ

అంబాజీపేట మండలంలో జగ్గన్నతోట తీర్థానికి పోటెత్తిన ప్రజలు

## నేరాలు ఘోరాలు

స్వాధీనం చేస్తున్న మద్యం సీసాలతో సిబ్బంది

### మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం, సామర్లకోట రూరల్

ప్రత్తిపాడు ఎస్ఇబి సిబ్బంది మంగళవారం ప్రత్తిపాడు కిత్త మూరుపేట గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ పి.అశోక్ మాట్లాడుతూ కిత్తమూరుపేటలో 13 మద్యం సేసాలతో మహిళను, ఏలూరు గ్రామంలో 13 మద్యం సీసాలతో వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ బి. శ్రీనివాసరావు, సిబ్బంది కృష్ణార్జున, వెంకన్నదొర, దొరబాబు, రాంబాబు, రాజు, రామకృష్ణ, సలాం పాల్గొన్నారు. అలాగే సామార్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో ఈనెల 14వ తేదీ రాత్రి నిర్వహించిన దాడుల్లో 160 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, రెడ్డి లోవబాబు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కాకినాడ ఎస్ఇబి సిఐ కె.రామ్మోహన్రావు ఒక ప్రకటనలో తెలిపారు. అతనని కోర్టులో హజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారని చెప్పారు.

### వ్యక్తి సజీవ దహనం

ప్రజాశక్తి- దేవరపల్లి

సోమవారం రాత్రి దేవరపల్లి గ్రామం బిసి కాలనీలో రేకుల షెడ్డులో జరిగిన ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంలో అదే ఇంటిలో ఉంటున్న సుంకర భీమరాజు (60) సజీవదహనమయ్యాడు. అతని భార్య నాగమణి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసను నమోదు చేశామని ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## యానాం వార్తలు

### మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక కొత్తపేట గ్రామంలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ మేరకు పోటీలో పాల్గొన్న మహిళలకు యానాం కాంగ్రెస్ నాయకులు, బిసి సేన జెఎసి జనరల్ సెక్రెటరీ మల్లాడి సత్తిబాబు, కర్రి ప్రకాష్‌రావు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

### బీచ్‌కు పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి - యానాం

యానాం రివర్ బీచ్ సందర్శకులతో పోటెత్తింది. సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ఆఖరి రోజు కావడంతో కుటుంబ సభ్యులతో ఇతర ప్రాంతాల నుంచి బీచ్‌ను తిలకించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జీసస్ స్టాట్యూ, భారత్ మాత విగ్రహం, రాజీవ్ గాంధీ పార్క్ వద్ద ఫోటోలకు ఫోజులిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. పర్యాటక శాఖకు సంబంధించిన బోటులో షికార్లు కొడుతున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లతో బీచ్ రోడ్ పూర్తిగా వాహనాలతో నిండిపోయింది.

### ఆటలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించే వివిధ రకాల ఆటలపై ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంచుకోవాలని జనసేన కొవ్వూరు నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంఎల్ఎ టివి.రామారావు అన్నారు. మండలంలోని పెద్దేవంలో జనసేన పార్టీ అధ్యక్షులు నామన చినబూరయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు జరిగిన ముగ్గుల పోటీలు మంగళవారంతో ముగిశాయి. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంకా విజయ భాస్కర్, వెంకటలక్ష్మి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేదలను ఆదుకోవడం అందరి బాధ్యత

ప్రజాశక్తి - తాళ్లపూడి

నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి పైనా ఉందని మానవతా సేవా సంస్థ రీజనల్ ఛైర్మన్ వి.చంద్రయ్య అన్నారు. వేగేశ్వరపురం మేదర వీధిలో నివసిస్తున్న 30 పేద కుటుంబాలక చంద్రయ్య దంపతులు దుప్పట్లను మంగళశారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### విజేతలకు బహుమతుల ప్రదానం

విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన నిర్వాహకులు

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని పి.మల్లవరంలో ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో "ఆప్త" (అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్) ట్రెజరర్ ధూళిపూడి సురేష్ సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతిగా మిక్సీ, రెండవ బహుమతి నాన్ స్టిక్ పాన్ సెట్, మూడవ బహుమతి వాటర్ ఫిల్టర్, నాల్గవ బహుమతి కుక్కర్ (5 లీ), ఐదవ బహుమతి (3 లీ), పాల్గొన్న అందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ధూళిపూడి శేఖర్, పాలూరి రామకృష్ణ, అడబాల బాబి, వలవల గోవిందు, నాగబాబు, కొమ్మిరెడ్డి రాజేష్ గాంధీలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి వెంకటరమణ, విళ్ళ సత్యన్నారాయణ, అంబేద్కర్, దున్నా సుబ్రహ్మణ్యం, మురళి, దడాల సత్తికొండ, పాల్గొన్నారు.

## నేడు కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఈ నెల 20 నుంచి 23 వరకు కర్నూలు జిల్లా నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే జట్ల ఎంపిక నేడు జరుగనుందని కబాడీ ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు ఊబా జాన్ కెనడి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోసెస్, 2వ వార్డు కౌన్సిలర్ పాలిక కుసుమ చెప్పారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలురు, బాలికల 49వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే జిల్లా తుది జట్టులకు ఎంపిక ప్రక్రియ కార్యక్రమం సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా టీమ్ ఎంపిక ప్రక్రియలో బాలుర వెయిట్ 70 కేజీ లోపు, బాలికల వెయిట్ 60 కేజీ లోపు, వయస్సు 2004 ఫిబ్రవరి 4వ తేదీ తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. ఈ ఎంపిక మేట్‌లపై జరుగుతున్నందున క్రీడాకారులు, బూట్లు ధరించి రావాలన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గొలుగూరి వెంకట్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సి హెచ్ మనీ వీరకంట పర్యవేక్షణలో జరుగుతాయని, పూర్తి వివరాలకు 9676664121 నంబరు కు సంప్రదించాలని వారు తెలిపారు.

## క్రీడలు, సంస్కృతిపై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

యువతలో సంస్కృతి, సంప్రదాయ క్రీడల పట్ల అవగాహన పెంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అన్నా రు. డివైఎఫ్ఐ, సిఐటియు, ఐ ద్వా, పిఎన్ఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక నువ్వుల గుంట వీధి, వరహాలయ్య పేటల్లో నిర్వహించిన సంక్రాంతి ఆటల పోటీలు ముగింపు సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. పోటీలు నిర్వహించిన ఆయా ప్రజా సంఘాల నాయకులను, కార్యకర్తలను వారందరిని ఆమె అభినందించారు. నువ్వుల గుంట వీధిలో కూనిరెడ్డి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో అవార్డు కౌన్సిలర్ నీలంశెట్టి అమ్మాజీ పాల్గొన్నారు. సంక్రాంతి పర్వదినాల్లో యువతను స్థానికంగా జరిగే పోటీల్లో భాగస్వాములను చేయటం ఆనంద దాయకమన్నారు. ఈ సభలో గండి తాతారావు, తమనార సత్యనారాయణ, ముర్రి వీర్రాజు, త్రిమూర్తులు, బళ్లమూడి సూర్యనారాయణ, షేక్ నాగూర్, గూనూరు రమణ, డి.కృష్ణ, సత్యనారాయణ, బంగారు రాజు, కె.అరుణ, కె.సుబ్బలక్ష్మి, క్రాంతి కుమార్, అప్పన్న, శ్రీనివాస్, అమృత, నమ్రత, పవన్ పాల్గొన్నారు.

## అభ్యుదయ కవి త్రిపురనేనికి ఘన నివాళి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో ప్రజ్ఞా సాహితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా. పులేప్పు వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం హేతువాద అభ్యుదయ కవి, రచయిత త్రిపురనేని రామస్వామి 81వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్, రచయిత రామస్వామి చిత్రపటాలకు ఎం.ఆశీర్వాదం తదితరులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.

త్రిపురనేని రామస్వామి చిత్రం పటం వద్ద పలువురి నివాళి

### సాహిత్యానికి అసలైన ఆయువుపట్టు

అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యానికి అసలైన ఆయువుపట్టు కవిరాజు త్రిపురనేని రామస్వామి అని అన్నారు. అభ్యుదయ సాహిత్యానికి సొంత అస్తిత్వం చేకూర్చిన భావ విప్లవ. వైతాళికునిగా జాతీయ స్థాయిలో రామస్వామి గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన రాసిన శంభుక వధ, ఖూనీ వంటి నాటకాలతో పాటు కురుక్షేత్ర సంగ్రామం, భగవత్ గీత వంటి కావ్యాలు, గోపాల రాయకుప్పుస్వామి వంటి శతకాలు హేతువాద ప్రజాదరణ పొందాయి. నేటి మనువాద ప్రభుత్వాల తీరు తెన్నుల పై రామస్వామి ఆనాడే పోరాటం చేశారని గుర్తు చేశారు. అనంతరం ప్రముఖ గాయకులు వి.చిరంజీవి ని స్వరమాధురి బిరుదుతో తాడిజానికే రామ్ చేతులు మీదుగా దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.శ్రీ రామారావు, యలమంచిలి బాలరాజు, విత్తనాల వర ప్రసాదరావు, ఎన్ .అబ్బులు, ఉంగరాల వెంకటేశ్వర రావు, శరత్, ఎస్.పథ్వీరాజ్, సత్తి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు మంగళవారం పలువురు దాతలు విరాళాలు ఇచ్చినట్లు సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. హైదరాబాద్ వాసులు మల్లా రెడ్డి శ్రీనివాస్, స్వప్న దంపతులు పెళ్లి రోజు ఫిబ్రవరి 19న అన్నదానము జరిపించే ందుకు రూ.25వేలు, కాశీ బొట్ల నర్సింహామూర్తి సుధా రాణి దంపతులు పెళ్లి రోజు డిశంబర్ -2 అన్నదానం జరిపి ంచేందుకు రూ.10116 అందజేశారని అన్నారు. పరం సెట్టి మురళీ కృష్ణ జ్ఞాపకార్థం ప్రతి ఏటా మార్చి 29న అన్న దానం జరిపించేందుకు కుటుంబ సభ్యులు శివ రూ.10,116 విరాళాలు ఇచ్చారన్నారు. అప్పనపల్లి వాసులు గుబ్బల వీర వెంకట సత్యనారాయణ గంగావతి జ్ఞాపకార్థం వారి మనుమడు నాగరాజు ప్రతి ఏటా సంక్రాంతి రోజున అన్నదానం జరిపించేందుకు రూ.15వేలు విరాళం ఇచ్చారన్నారు. దాతలకు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామి వారి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు.

రూ.25వేలు విరాళం దాతకు చిత్ర పటం అందజేస్తున్న ఛైర్మన్

## గోదారోళ్ల ఆతిథ్యం అట్టాగుంటాది మరి...

### 150 రకాల పిండివంటలతో కొత్త అల్లుడికి విందు

ప్రజాశక్తి - రాజానగరం

ఆతిథ్యానికి కేరాఫ్ అంటే గోదారోళ్లే... ఎటకారమే కాదు మమకారాన్ని కూడా పంచే మంచి మనస్సున్నోళ్లుగా పేరు. ఇంటికి వచ్చిన అతిథికి కడుపు నిండా విందు పెట్టడం ఆనవాయితీ. ఇక పండుగ రోజుల్లో అయితే సరేసరి ఇంటిల్లపాదీ వంటల్లో మునిగి తేలుతారు... ఆదే రోజు ఇంటికి కొత్త అల్లుడు వస్తే ఇక ఆ పండుగ వీర లెవెల్‌లో ఉంటుంది. అంతకు మించి అన్నట్టుగా తమ అల్లుడికి అతిథ్యమిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరానికి చవ్వా నాగవెంకటశివాజీ, సునీత దంపతులు. వారి కుమార్తె హర్షితకు రిషీంద్రలకు ఇటీవలే ఘనంగా వివాహం చేశారు. నూతన దంపతులకు మొదటి పండుగ కావడంతో అల్లుడు రీషింద్ర, కుమార్తె హర్షితలను సంక్రాంతికి ఆహ్వానించారు. కొత్త అల్లుడికి వారి అతిథ్యం రుచి చూపించారు. 150 రకాల పిండివంటలు చేసి దగ్గరుండి మరీ వడ్డించారు. దీంతో ఆ కొత్త అల్లుడు ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

అల్లుడికి తినిపిస్తున్న అత్తామామలు

## గనిపోతురాజును దర్శించుకున్న ఎంఎల్‌సి తోట

ప్రజాశక్తి-మండపేట

కేశవరం గ్రామంలో గనిపోతురాజు స్వామిని మంగళవారం ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. గనిపోతురాజు జాతర మహోత్సవంలో ఎంఎల్‌సి తోట పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహణ కమిటీ, అర్చకులు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ యాత్రికుల సౌకర్యార్థం పోతురాజు స్వామి చెరువు గట్టును అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. మరిన్ని నిధులు వెచ్చించి ఇక్కడ షెడ్లు మరుగు దొడ్లు వసతి సౌకర్యాలు కల్పించుకునేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దులం వెంకన్న బాబు, ఎంపిపి ఉండమట్ల వాసు తదితరులు ఎంఎల్‌సి తోట త్రిమూర్తులను సత్కరించారు.

## ప్రతి ఇంటా పండగే 'కొల్లు వెంకన్న' ధ్యేయం

ప్రజాశక్తి - కాజులూరు

ప్రతి ఇంట పండగ జరగాలన్నదే తమ ఆశయమని కొల్లు వెంకన్న ఫౌండేషన్ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఐదుపూడి గ్రామంలో కొల్లు వెంకన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మందికి చీరలు, దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఇంట పండగ జరగాలని కొల్లు వెంకన్న ఫౌండేషన్ ఆశయమని, దీనిలో భాగంగా ప్రతి ఏడాది 500 మందికి దుప్పట్లు, చీరలు, మిఠాయిలు పంపిణీ చేసి వారి ముఖంలో ఆనందం చూడాలని తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లు వరలక్ష్మి, రవితేజ, శృతి, చైతన్యకృష్ణ, మణికుమారి, వేద, పంపన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు

### ఘనంగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు గ్రామం ఎంపిటిసి సభ్యులు ఉప్పిటి ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పిటి ప్రసాద్ మాట్లాడుతూ 'సంతూర్' సహకారంతో ఈ పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తేజ, వెంకటేశ్వర్లు, ఆనంద కుమార్, వైజ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీల్డ్ అందజేస్తున్న ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

### ముగిసిన పడవల పోటీలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం మధ్య డెల్టా ప్రధాన కాలువలో మూడు రోజుల నుంచి జరుగుతున్న సర్ ఆర్థర్ కాటన్ ట్రోఫీ రాష్ట్ర స్థాయి పడవల పోటీలు మరియు ఈతల పోటీలు ముగిశాయి. ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు మరియు ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సెక్రటరీ ప్రకాష్ నిర్వహణా సారథ్యంలో రాష్ట్ర స్థాయి పడవల పోటీలు జరిగాయి. ప్రభుత్వ విప్ చిర్ల సర్ ఆర్థర్ కాటన్ ట్రోఫీ పడవల పోటీలలో మొదటి స్థానం సాధించిన ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా టీమ్ వారికి రూ.1లక్షలు, రెండవ స్థానం సాధించిన ఆత్రేయపురం రావులపాలెం టీమ్ వారికి రూ.50 వేలు, మూడవ స్థానంలో నిలిచిన ఎన్టీఆర్ కృష్ణా జిల్లా టీమ్ వారికి రూ.30 వేలు ప్రైజ్ మనీ బహుమతిగా అందచేశారు.ఈత పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన ఎం.దొరబాబు కు రూ.10 వేలు,రెండవ స్థానంలో నిలిచిన ఎం.ప్రకాష్ కు రూ.7వేలు, మూడవ స్థానంలో నిలిచిన కామేష్ బాబుకు రూ.3వేలు ప్రైజ్ మనీ బహుమతిగా అందచేశారు. వీటితో పాటూ కాయాకింగ్ మరియు కెనాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
**M.V.O.P.No.182/2017**
*Between:*
Sodagiri Santhi Kumari @ Santhi Kumari and Others ...Petitioners
And
Muddada Dora and Others ...Respondents
**R6**.Kotikalapudi Sailaja, W/o. Late Bhavanarayana, Aged 58 Years, Door No.20121, P.Surampalem Village, Gandepalli Mandal, Kakinada District. (6th respondent is added as L.R of the Deceased 4th respondents per the orders in No.858/2022 Dated : 11-04-2023.

పై నెంబరు పిటిషన్ 6వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది. **22-01-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **పి.వరలక్ష్మిరెడ్డి**
తేది.17-01-2024 అడ్వకేట్, రాజమండ్రి.

**IN THE HONOURABLE COURT OF THE XIIIth ADDITIONAL DISTRICT JUDGE CUM MAC TRIBUNAL AT GAJUWAKA**
**IA No.263/2019 AND I.A.No. 1324/2019 IN M.O.P. No.989/2014**
**Between:**
A.Ramana Reddy @ Ramana ... Petitioner
**And:**
P.Siva and others ... Respondents
**NOTICE TO RESPONDENTS NOS. 7 TO 9 BY WAY OF SUBSTITUTE SERVICE THROUGH PAPER PUBLICATION**
To,
**RESPONDENTS NOS. 7 TO 9:-**
7. Sri.Karuturi Veera Venkata Satyanarayana, Aged 63 Years, D.No.56-14-4/2, Swamiye Saranam Nilayam, Vidya Nagar, Rajahmundry 533105, E.G.District (Who is the Husband of the Deceased Smt.K.Nirmala)
8. Sri. Karuturi Chowdary, Aged 40 Years, Rest do- (Who is the 1st Son of the Deceased Smt.K.Nirmala)
9. Sri.Karuturi Surendra, Aged 36 Years, Rest do- (Who is the 2nd Son of the Deceased Smt.K.Nirmala)
It is Ordered by the above said Hon'ble Court of the XIIIth Additional District Judge cum MAC Tribunal at Gajuwaka in the above I.A No.263/2019 AND I.A.No. 1324/2019 IN M.O.P.No.989/2014 to cause Substituted Service of Notice by way of Paper Publication in this newspaper, as court Notices to all of you by Registered Post with ACK Due was returned as you all are not in town and through court it is returned as the said Notices were Affixed to your above said Residential Address.
Hence, please take notice that you are all hereby sought to Appear before the above said Hon'ble Court of the XIIIth Additional District Judge cum MAC Tribunal at Gajuwaka on **05-02-2024 (Monday) at 10:30 A.M** and express your pleas against the same. If you all fail to Appear on **05-02-2024 (Monday) at 10:30 A.M** either in person or through your duly instructed Advocate in the above matter, it will be decided in your absence by the Hon'ble Court of the XIIIth Additional District Judge cum MAC Tribunal at Gajuwaka.
Hence, this Notice by way of substituted Service in this Prajasakthi-Rajamahendravaram- E.G. District Edition.
**Sri. A.VENU GOPAL RAO**
Advocate for Petitioner/ Respondent No.6 in MOP No.989/2014
Gajuwaka
Date: 17-01-2024